JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । ఆదివారం 07-12-2025
Medchal - Malkajgiri । Sunday 07-12-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 191 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 191 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com



# టేకాఫ్ అవుతుండగా.. విమానంలో చెలరేగిన మంటలు..
## 180 మంది ప్రయాణికులు సురక్షితం

- జయభేరి, బ్రెజిల్, డిసెంబర్ 6 :

గ్వారుల్హోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. 180 మంది ప్రయాణికులతో బయలు దేరిన విమానంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సిబ్బంది వెంటనే అప్రమత్తమై ప్రయాణికులను కిందకు దింపడంతో పెను ప్రమాదం తప్పింది. లాటమ్ ఎయిర్‌లైన్స్‌కి చెందిన ఎయిర్‌బస్ ఎ320 విమానంలో క్యాబిన్‌లో టేకాఫ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే సిబ్బంది ప్రయాణికులను కిందకి దింపేశారు. ఆ వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అగ్ని పామక సిబ్బందిమ మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎవరకీ ఎలాంటి గాయాలు కాలేదని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై లాటమ్ విమాన సంస్థ స్పందించింది. విమానంలో ఎలాంటి మంటలు చెలరేగలేదని.. లగేజీ ఎక్కించే లోడర్‌లో అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపింది.



# కేసీఆర్ హయాంలో దొడ్డుబియ్యం

- రాబోయే రోజులలో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెడతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్ :

'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్న తీరును, భవిష్యత్తు ప్రణాళికలను ఆవిష్కరిస్తున్నట్టు చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో వంద దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఆ సదస్సులో తెలంగాణ అభివృద్ధి

...మిగతాది 2 లో

రాబోయే రోజుల్లో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే మోడల్‌ను ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వరి ఉత్పత్తి, శాంతి భద్రతల పరిరక్షణ, మాదక ద్రవ్యాల నియంత్రణ, విద్య, వైద్య రంగాల్లో నంబర్ 1గా ఉన్న తెలంగాణను భవిష్యత్తులో దేశంలోనే మొదటి స్థానంలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

# భారత్ ఐటీ నిపుణుల్లో టెన్షన్




జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 6 :

అమెరికాలో హెచ్1బీ (H1B) వీసాల వినియోగంపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అగ్రశ్రేణి టెక్ కంపెనీలు స్థానిక అమెరికన్ ఉద్యోగులను తొలగిస్తూ, అదే సమయంలో వేల సంఖ్యలో విదేశీ నిపుణులను నియమించుకోవడంపై సీనియర్ సెనేటర్ రూబెన్ గాలెగో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని ఆయన ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామం హెచ్1బీ వీసాలపై ఎక్కువగా ఆధారపడే భారతీయ టెక్ నిపుణులపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ మేరకు కార్మిక శాఖ కార్యదర్శి, యూఎస్‌సీఐఎస్ డైరెక్టర్, అటార్నీ జనరల్‌కు రాసిన లేఖలో గాలెగో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి నైపుణ్యం కలిగిన వలసదారులు అవసరమే. కానీ, ఆ కార్యక్రమాలు అమెరికన్ ఉద్యోగులను తొలగించడానికి లేదా వారి స్థానాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గంగా మారకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. కొన్ని పెద్ద టెక్ కంపెనీలు లక్షలాది మంది స్థానిక ఉద్యోగులను తొలగించాయని, అదే సమయంలో 2025 ఆర్థిక సంవత్సరంలో 30,000 మందికి పైగా

...మిగతాది 2 లో

# గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

- పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు
- అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



జయభేరి, విజయవాడ, డిసెంబర్ 6 :

అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి

...మిగతాది 2 లో

# కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదు

- సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 6 :

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. రెండేళ్లుగా కేసీఆర్ మీద,

...మిగతాది 2 లో

# దేవాదాయశాఖ ఆదాయాలు ఇతర కార్యక్రమాలకు వాడొద్దు



- తేల్చి చెప్పిన సుప్రీం కోర్టు

జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 :

సొమ్ము దేవుళ్లకే.. ఆలయాల డబ్బుల్ని ఆర్థిక ఇబ్బందుల్లో వున్న కోఆపరేటివ్ బ్యాంకుల ఉద్ధరణకు వాడొద్దని సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆలయ నిధులను ఆలయాల అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. కేరళకు చెందిన కొన్ని సహకార బ్యాంకుల దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, సహకార బ్యాంకుల మనుగడ కోసం ఆలయ నిధులను మళ్లించవద్దని ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. కేరళలోని ఆలయాలకు భక్తులు చెల్లించిన నగదు, భక్తుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని దేవస్థానం బోర్డు సహకార బ్యాంకుల్లో డిపాజిట్ చేసింది... తీరా అవసరానికి ఇమ్మని అడిగితే ఆలయ అధికారులకు చుక్కలు చూపిస్తోంది.. సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి.. హైకోర్టులో అనుకూలంగా తీర్పు వచ్చినా మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి సహకార సంఘాల బ్యాంకులు.. దీంతో సుప్రీంకోర్టు సహకార సంఘాల పిటిషన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేరళలోని తిరునెల్లి మహావిష్ణు ఆలయానికి చెందిన 18 కోట్ల నగదును సహకార సంఘాల బ్యాంకుల్లో డిపాజిట్ చేసింది దేవస్థానం బోర్డు.

...మిగతాది 2 లో

# ఉప్పల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఫుట్ బాల్ మ్యాచ్

2 లో

మొదటిపేజీ తరువాయి

## కేసీఆర్ హయాంలో దొడ్డుబియ్యం

మాడల్‌ను ఆవిష్కరించడమే కాకుండా భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపించే వ్యూహాలను ప్రకటిస్తామన్నారు. "రాష్ట్రంలో పేదవారందరికీ అత్యుత్తమ సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. పేదవారి ఆకలిని తీర్చినప్పుడే సంక్షేమ పథకాలకు సార్థకత ఉంటుంది. తెలంగాణలో నిరుపేదలకు ఇస్తున్న సన్నబియ్యం దేశంలోని ఏ ఇతర రాష్ట్రాల్లో ఇవ్వడం లేదు. సన్నబియ్యం పంపిణీలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. పేదవారిని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం,
ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో అదనంగా మరో 25 వేల ఇండ్లను మంజూరు చేశాం. గిరిజన, ఆదివాసీల కోసం అతిపెద్ద సేవాలాల్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసి ఒక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసుకుందాం. ఉత్తమ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం 6 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తాం. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. పదేండ్ల పాటు పడావు పెట్టిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం.
తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తాం. నెలాఖరులోపు సంబంధిత మంత్రులను జిల్లాకు పంపించి అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్ష చేయిస్తా.." అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ పర్యటన సందర్భంగా దేవరకొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులు.. రూ. 13 కోట్లతో దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్ల నిర్మాణం. రూ. 2.5 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు. రూ. 50 లక్షలతో చేపట్టనున్న సీసీ డ్రైన్లు. రూ. 2 కోట్లతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాక్ అభివృద్ధి పనులు. రూ. 2 కోట్లతో బీఎన్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు. రూ. 11.33 కోట్ల మేరకు బ్యాంకు లింకేజీ చెక్కులను మహిళలా సంఘాలకు అందజేత.

## భారత్ ఐటీ నిపుణుల్లో టెన్షన్

విదేశీ నిపుణులకు హెచ్ 1బీ వీసాలు పొందాయని ఆయన ఆరోపించారు. ఈ కంపెనీలలో యువ అమెరికన్ ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని గాలెగో గణాంకాలతో సహా వివరించారు. 2023 జనవరిలో 2125 ఏళ్ల మధ్య వయసున్న ఉద్యోగుల వాటా 15 శాతం ఉండగా, 2025 జులై నాటికి అది 6.7 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఒకవైపు అమెరికన్ యువతకు ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతుంటే, కంపెనీలు విదేశీ నియామకాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. హెచ్ 1బీ వీసాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రారంభించిన 'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' అమలు తీరుపై ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. ఈ పరిణామాలను భారత ఐటీ పరిశ్రమ నిశితంగా గమనిస్తోంది. అమెరికాలో హెచ్ 1బీ వీసాలు పొందుతున్న వారిలో భారతీయులే అత్యధికం. ఒకవేళ అక్కడి ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తే, అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న వేలాది మంది భారతీయ ఇంజనీర్లు, ఐటీ నిపుణుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

## దేవాదాయశాఖ ఆదాయాలు

డిపాజిట్ గడువు తీరాక నిధులను విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లిన ఆలయ బోర్డుకు సహకార సంఘాల బ్యాంకులు షాక్ ఇచ్చాయి.. తమ కోపరేటివ్ సొసైటీ ఇబ్బందుల్లో ఉంది కాబట్టి మీ డిపాజిట్లు ఇప్పట్లో ఇవ్వలేమని తేల్చి చెప్పేశాయి.. దీంతో ఆలయ అధికారులకు ఏం మాట్లాడాలో కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు మొత్తం డిపాజిట్ల నుంచి రెండేళ్లలో 9 కోట్లు ఎలాగోలా విత్ డ్రా చేసుకున్నారు.
ఇక మిగిలిన 9 కోట్లు, వడ్డీ రూ 1.13 కోట్లు మహా విష్ణు ఆలయ బోర్డుకు సహకార సంఘాలు బాకీ పడ్డాయి.. అప్పటి నుంచి ఎన్ని సార్లు అడిగినా ఉపయోగం లేకపోవడంతో జిల్లా కోర్టును ఆశ్రయించారు.. అయినా ఎలాంటి ప్రయత్నం లేదు.. తర్వాత కేరళ హైకోర్టులో నెలల తరబడి విచారణ తర్వాత 2025 ఆగస్టులో దేవస్థానం బోర్డుకు అనుకూలంగా కేరళ హైకోర్టు తీర్పును ఇచ్చింది.. ఆలయానికి సంబంధించిన డిపాజిట్లను వెనక్కి ఇచ్చేయాలని ఆదేశాలు ఇచ్చింది..
కానీ కోర్టు ఆదేశాలు అమలు కాలేదు.. కేరళ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సహకార సంఘాల బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ బాగ్చి మాల్య ధర్మాసనం ఈ సందర్భంగా కోపరేటివ్ సొసైటీలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆలయం కోసం భక్తుల సమర్పించిన నగదు, ఆదాయం ఆలయ నిర్వహణ కోసం ఆలయ అభివృద్ధి కోసం వాడాలని.. ఆ నగదు దేవునికి సంబంధించిందని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామన్న కారణంతో కోఆపరేటివ్ బ్యాంకుల మనుగడకు లేదా ఆదాయ మార్గంగా ఎలా ఆడుకుంటారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.
ఈ నిధులను ఆలయ అభివృద్ధి, సంరక్షణకు మాత్రమే వినియోగించాలని, జాతీయ బ్యాంకుల్లో పెట్టి ఎక్కువ వడ్డీ దేవస్థానం బోర్డు చర్యలు తీసుకోవాలని సూచించింది.తిరునెల్లి సర్వీస్ కోఆపరేటివ్ బ్యాంక్, మనంతవాడి కోఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, సుశీలా గోపాలన్ స్మారక వనితా కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మనంతవాడి కోఆపరేటివ్ రూరల్ సొసైటీ లిమిటెడ్, వయనాడ్ టెంపుల్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వంటి బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లను రెండు నెలలోపు తిరిగి ఆలయ బోర్డుకు తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.
సహకార సంఘాలు ఏర్పడింది పొదుపుదారుల నుంచి సేకరించిన డిపాజిట్లను తక్కువ వడ్డీలకు వ్యాపారాలకు వ్యవసాయానికి రుణాలు ఇవ్వడం, స్థానిక అభివృద్ధికి పనిచేయడం ఉద్దేశం అయినప్పుడు బ్యాంకుల పేరు వాడుకునే అధికారం కూడా మీకు లేదని డిపాజిట్లు సేకరించడం కూడా కోపరేటివ్ సొసైటీల నిబంధనలకు వ్యతిరేకమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆలయ బోర్డు డిపాజిట్లను ఎక్కువ వడ్డీ వచ్చే జాతీయ బ్యాంకులలో డిపాజిట్లు చేసి తద్వారా వచ్చే ఆదాయాన్ని దైవ కార్యక్రమాలకు ఆలయ నిర్వహణకు ఉపయోగించాలని సూచించింది డబ్బు తిరిగి చెల్లించాల్సిందేనని సుప్రీం స్పష్టం చేసింది. చెల్లించడానికి మరింత గడువు కావాలనుకుంటే మళ్లీ హైకోర్టును ఆశ్రయించవచ్చని చెప్పింది. అదీ కూడా కేవలం గడువు కోసం మాత్రమేనని పేర్కొంది.

# విగ్రహ రాజకీయం..!

# తెలంగాణలో మళ్లీ ఆంధ్ర పెత్తనం

- రవీంద్రభారతిలో గాయకుడు బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టాలని డిమాండ్..!
- సామాజిక మాధ్యమాల్లో విగ్రహం పెడితే ఏమవుతుందని దుమారం
- అవగాహన లేక సామాజిక మాధ్యమాల్లో ఇష్టం వచ్చినట్టు విష ప్రచారం
- ప్రపంచం మెచ్చిన గాయకుడే కావచ్చు, కానీ తెలంగాణ ప్రజల మెచ్చిన వారికే ఇక్కడ చోటు..!
- బాలసుబ్రమణ్యం విగ్రహం పెడితే... ముమ్మాటికీ వందలాది మంది ఆత్మ బలిదానాలు చేసుకున్న త్యాగధనుల విగ్రహాలు అసెంబ్లీ చుట్టుపెట్టాలి..
- తెలంగాణలో ఆంధ్ర పెత్తనం మళ్లీ రాసుకుంటుందా..!?





కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో 28 రాష్ట్రాల మధ్యన 29వ రాష్ట్రంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం, వందలాదిమంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, సకల జనుల సమ్మె, అనేక రూపాల్లో రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రజలందరూ ఒకే గొంతుతో జై తెలంగాణ అని నినదించిన నినాదం ఢిల్లీ మెడలు వంచింది. అంతేనా ఏకంగా 29వ రాష్ట్రంగా ఏర్పాటు అయింది. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ ఆత్మ బలిదానాల త్యాగ ఫలితం. కానీ ఉన్నట్టుండి రవీంద్ర భారతిలో గాయకుడు బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని అక్కడ పెట్టాలని నిర్ణయించింది ఎవరు? తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిస్తే అది ప్రజల మద్దతు అవసరం లేదా? అసలు రవీంద్రభారతిలో గాయకుడు బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టాలా వద్దా? దీనిపై విభిన్న కోణాల్లో సామాజిక మాధ్యమాల్లో ఎవరికి నచ్చినట్టు వాళ్ళు బాలసుబ్రమణ్యం గాన గాంధర్వుడు కేంద్ర ప్రభుత్వం అవార్డు అందుకున్న వారు ఇలా చెప్పుకుంటూ పోతూ ఆయన అపర బ్రహ్మ అన్న విధంగా భజన చేసే వాళ్ళకి ఒక్కటే సమాధానం... ఆయన దైవంతో సమానం అనుకుంటే మాకేం నష్టం లేదు తెలంగాణలో బాలసుబ్రమణ్యం రాష్ట్ర సాధన కోసం కనీసం జై తెలంగాణ అని ఒక్క మాట కూడా మాట్లాడలేదు. తెలంగాణలో ఉంటూ తెలంగాణ సొమ్మును కూడగట్టుకుని ప్రపంచ దేశాల సరసన తన గాత్రాన్ని అమ్ముకొని బాగానే సంపాదన చేసుకున్నారు. ఎవరికి ఏం బాధ లేదు. కానీ రాష్ట్ర సాధన కోసం స్వర్గీయ అందెశ్రీ రాసిన పాట జయ జయహే తెలంగాణ అనే పాటలు స్వరాష్ట్రమై తెలంగాణ సుభిక్షంగా ఉండాలి అనే మాటను ఆయన పలకకుండా దాటవేసిన ధోరణి ప్రసారమాధ్యమాల్లో బాలసుబ్రమణ్యానికి వత్తాసు పలికే వారికి తెలియదా? గాయకులకు ప్రాంతాలు ఏమిటి అనే వాదన బలంగా వినిపిస్తుంది!

నిజమే గాయకులకు ప్రాంతాలు ఏమీ లేవు హద్దులు ఏమీ లేవు. కానీ విగ్రహాలు తెలంగాణలో ఎందుకు? తెలంగాణకు ఏం ఉద్ధరించాడని? తెలంగాణ అన్న పదాన్ని జీర్ణించుకోలేని ఆ పెద్దమనిషికి ఇక్కడ విగ్రహాలు దేనికి? తెలంగాణలో వాళ్లు సంపాదించుకున్న ఆస్తులు ఎలాగూ ఉన్నాయి కదా అక్కడ పెట్టుకోవచ్చు కదా? రవీంద్ర భారతి తెలంగాణ కళల సాహిత్యానికి అది పునాది. అంటే సంస్కృతి సాంప్రదాయాల మీద తెలంగాణ ఆవిర్భవించింది. ఈ సాంప్రదాయాలను గాని సంస్కృతి గాని బాలసుబ్రమణ్యం ఆచరించాడా అనుసరించాడా కనీసం తన గొంతుతో తెలంగాణ గీతాన్ని పాడాడ..!? స్వరాష్ట్రం కోసం వందలాది మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఏ ఒక్కరోజు కూడా ఒక్క మాట మాట్లాడని బాలసుబ్రమణ్యం ఏ రోజైనా ఒక పాట పాడాడు.. తాను పాడిన పాటలన్నీ సొమ్ము చేసుకోవడానికి ఆస్తులు సంపాదించుకోవడానికి ఉపయోగపడ్డాయి కానీ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి ఏముంది... గాన గాంధర్వుడే కావచ్చు అయితే తెలంగాణ రాష్ట్రానికి వచ్చినదేముంది? రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థి అమరవీరులు తెలంగాణ త్యాగధనులు ప్రాణాలు పోగొట్టుకున్నారు! ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసిన బిడ్డల విగ్రహాలు ముందు పెట్టాలి... రవీంద్ర భారతి లోనే కాదు శాసనసభ ముందు తెలంగాణ తల్లి ముందు ఉంచాలి. అలాంటి చోట తెలంగాణ త్యాగధనుల ప్రతిమలు అక్కడ పెడితే తెలంగాణ చరిత్ర ఆత్మ బలిదానాల మీద ఉంటుందని అర్థం పరమార్థం తెలంగాణ ప్రజలకు దక్కుతుంది. అంతేకానీ ఎంతోమంది తెలంగాణ రాష్ట్రంలో వచ్చి స్థిరపడి ఆస్తులు సంపాదించుకొని తెలంగాణను దోచుకొని అవకాశాలను దోచుకొని ఉద్యోగాలను దోచుకొని ఇలా ఏదో సాధించాం పద్మశ్రీల అందుకున్న అంటే అది తెలంగాణ ప్రజలకు ఇసుమంతైన అవసరం లేదు... గాన గాంధర్వుడైతే తెలంగాణకు వచ్చిన గౌరవం ఏముంది.. భారతదేశానికి రావచ్చు ప్రపంచ దేశాలకు ఆయన పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవచ్చు. కానీ తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక రాష్ట్రం విభిన్న సంస్కృతి సాంప్రదాయాలు ఇక్కడ భిన్నంగా ఉంటాయి. ప్రజల జీవన విధానం వేరు సంస్కృతి సాంప్రదాయాలు వేరు.. అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో అది రవీంద్రభారతిలో బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టడం అనేది అవివేకం! వెర్రితనం! మూర్ఖత్వం! అంతగా ఆయనకు విగ్రహం పెట్టాలని అసలు ఆలోచన ఎవరికి వచ్చిందో గానీ అతగాని ఇంట్లో పెట్టుకుంటే అందరూ సంతోషపడతారు! అంతేగాని ఆంధ్ర వాళ్ళ విగ్రహాలు తెలంగాణలో పెడితే మళ్లీ తెలంగాణ చిచ్చు రగిలించడానికి కొందరు ఆంధ్ర పెత్తందారుల కుటిల పన్నాగాలకు ఇది నిదర్శనం కాదా? తెలంగాణలో మళ్లీ మరొక ఉద్యమం మొదలు కాబోతుందా? అని అన్నట్టుగా అగ్గి రగిలించే కుట్లను వలసంద్రులు మరొకసారి తెలంగాణలో నూరిపోస్తున్నారు! తెలంగాణ ప్రజలారా జాగ్రత్తగా ఉండాలి! బాలసుబ్రమణ్యం విగ్రహం ముమ్మాటికి రవీంద్రభారతిలో పెట్టడానికి అసలు వీల్లేదు! ఎందుకంటే జయ జయహే తెలంగాణ అనే పాటలో చివరి లైన్ పాడడానికి ఇష్టపడని వారు బాలసుబ్రమణ్యం... ఎంతోమంది గాయనీ గాయకుల అవకాశాలు కూడా ఆ రోజున తానే దక్కించుకున్నాడని ఆరోపణలు కూడా లేకపోలేదు... ఎంతైనా అవకాశాన్ని అందిపుచ్చుకొని ఇంతింత ఈ వటుడింతై అన్నట్టుగా బాగానే ఎదిగిన ఆయన సన్నిహితులు కుటుంబ పెద్దలు తమ తమ ఆస్తులు ఆయన విగ్రహమే కాదు పెద్ద సమాజ కట్టించుకోండి ఎవ్వడికి ఏమి ఒరిగింది లేదు... అంతేగాని తెలంగాణ అస్తిత్వంపై ఆంధ్ర విగ్రహాలు పెడతామంటే ఆత్మ గౌరవంతో బతికే తెలంగాణ ప్రజలు అసలు ఊరుకోరు.... విగ్రహాలే పెట్టాలనుకుంటే వందలాది మంది ఆత్మ బలిదానాలు రాష్ట్రం కోసం చేసుకున్నారు ముందు వారి విగ్రహాలు అసెంబ్లీ చుట్టూ పెట్టాలి.. అంతేకానీ ఎవ్వరికి ఇష్టం వచ్చినట్టు వారు ఇక్కడ తమ పెత్తనాన్ని చూపించుకుందామంటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరు...
బాలసుబ్రమణ్యం అంటే తెలంగాణ ప్రజలకు గౌరవం ఉంది. అలాగే ఆయన పాటలను ప్రతి ఒక్కరూ పాడుతారు. అంతేకానీ నెత్తిన పెట్టి ఊరేగాలి అంటే మాత్రం ఎవ్వరు ఒప్పుకోరు... అభిమానం వేరు, అభిమానాన్ని అడ్డం పెట్టుకొని ఆయన పద్మశ్రీ ప్రపంచం ఇచ్చిన గాయకుడు గాన గాంధర్వుడు అంటూ ఏవేవో మాటలు వల్లిస్తూ ప్రసార మాధ్యమాల్లో చెప్పే వాళ్ళకి ఒక్కటే సమాధానం... మీకు ఇష్టం ఉంటే మీ ఇండ్లలో పెట్టుకోండి అంతేగాని ఆత్మ బలిదానాలు త్యాగాల పునాదుల మీద ఏర్పాటైన స్వరాష్ట్రంలో ఇలాంటి పిచ్చి మాటలు విగ్రహాల రాజకీయాలు శవరాజకీయాలు చేస్తే తెలంగాణ ప్రజలు తిరగబడి తరిమి కొడతారు... ఇది తెలంగాణ నైజం... పోరాటాలకు నెలవైన పురిటిగడ్డ. త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించి ఈ తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్రాన్ని తెచ్చిపెట్టారు.... ఇలాంటి నేలపై అలాంటి విగ్రహాలు ముమ్మాటికి పెట్టకూడదు... జై తెలంగాణ... అమరవీరుల ఆత్మ సాక్షిగా విగ్రహానికి చోటే లేదు..

# భగవంతుడు అంటే ఎవరు?



Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సోలుషన్స్
9177 445 591
www.shambala360solutions.com

జయభేరి ఆధ్యాత్మిక శీర్షిక

ఈ సృష్టి మొత్తం వ్యాపించి వుండి, దాని ఉత్పత్తి, పెంపు, లయములకు ఎవరు కారణమవుతున్నారో.., అతనినే 'దేవుడు' అని అన్నారు మన ఋషులు. మరి ఆ దేవుడు మన కళ్ళకు ఎందుకు కనబడడు...అనే సందేహం మనలో చాలా మందికి కలగవచ్చు. నిజాన్ని పరిశీలిస్తే... పాంచభౌతికమైన మన శరీర అవయవాలకు వున్న శక్తి చాలా పరిమితం. ఉదాహరణకు... మన కాళ్ళు...ఈ విశ్వాన్ని మొత్తం నడచి రాలేవు. వాటికి అంత శక్తి లేదు. మన చేతులు..కైలాస పర్వతాన్ని ఎత్తిపట్టుకుని మోయలేవు. వాటికి అంత శక్తి లేదు. మన కళ్ళు...అతి విస్తృతమైన పదార్థాన్నిగానీ.. అతి సూక్ష్మమైన పదార్థాన్నిగానీ... చూడలేవు. వాటికి అంత శక్తి లేదు. ఆకాశం మన కంటికి కనిపించదు. చూస్తున్నామని అనుకోవడం మన భ్రమ. అతి సూక్ష్మక్రిమి అయిన 'అమీబా' ని సూక్ష్మదర్శిని (మైక్రోస్కోప్) సాయంతో చూస్తున్నాం కదా అని మీరు అడగవచ్చు. మన కళ్ళకు అంత శక్తి లేదు కనుకనే... మనం సూక్ష్మదర్శిని ని ఆశ్రయించవలసి వస్తుంది. మరి ఈ కళ్ళతో 'దేవుని' చూచిన ఋషులు వున్నారు కదా..అని మీరు అడగవచ్చు. కళ్ళు భౌతికమైన పదార్థాల ను మాత్రమే చూడగలవు. మనోనేత్రం అభౌతికమైన పదార్థాలను దర్శిస్తుంది. 'దేవుడు' మనోనేత్రానికి దర్శనమిస్తాడు. తను సంకల్పించినప్పుడు మాత్రం మన భౌతిక నేత్రాల ముందు ప్రత్యక్షమౌతాడు. చూడడానికి, దర్శించడానికి ఉన్న తేడా అది. మరి మనో నేత్రంతో 'దేవుని' దర్శించడం ఎలా? అన్నదే ఈనాటి మన ప్రశ్న. పంచభూతాల శక్తుల సమ్మిళితమే...భూలోక జీవుల శరీర నిర్మాణం. అందుకే... ఈ లోకంలోని జీవులన్నీ భూమిని ఆశ్రయించి జీవిస్తూంటాయి. పంచభూతాల తత్త్వాలు మన శరీరాన్ని ఆవహించి ఉన్నంత వరకూ..., వాటికి అతీతంగా ఉండే 'పరమాత్మ' మన కళ్ళకు దర్శనమివ్వడు. ఆ దేవదేవుని దర్శించాలంటే... పంచభూత తత్త్వాలనూ, వాటి గుణాలనూ, త్యజించాలి. ఏమిటి వాటి గుణాలు, తత్త్వాలు... అంటే... ఆకాశానికి ఉన్న ఒకే ఒక గుణం...శబ్దం. వాయువుకు ఉన్నగుణాలు రెండు... శబ్దము, స్పర్శ. అగ్నికి ఉన్న గుణాలు మూడు... శబ్ద, స్పర్శ, రూపములు. జలముకు ఉన్న గుణాలు నాలుగు... శబ్ద, స్పర్శ, రూప, రసము(రుచి)లు. భూమికి ఉన్న గుణాలు ఐదు... శబ్ద, స్పర్శ,రూప, రస, గంధాలు.

ఈ ఐదు గుణాలూ... పాంచ భౌతిక తత్త్వాలు గల మన శరీరానికి ఉన్నాయి కనుకనే మనం భూమిని ఆశ్రయించి జీవిస్తున్నాం. జలము... 'గంధము' అనే గుణాన్ని త్యాగం చేయడం వల్ల, మనం నీటిని చేతితో పట్టుకోలేము. నీటికి మన చేతిని ఆధారంగా మాత్రమే ఉంచగలం. కొంతసేపటికి ఆ నీరు ఆవిరైపోతుందేగనీ.., మనం బంధించలేము. అగ్ని...'రస, గంధము'లనే గుణాలను త్యాగం చేయడం వల్ల, అగ్నిని కళ్ళతో చూడగల మే గానీ, కనీసం తాకనైనా తాకలేము. తాకితే శిక్షిస్తుంది. వాయువు...'రస,గంధ, రూపము'లనే గుణాలను త్యాగం చేయడంవల్ల, మనం వాయువును ఈ కళ్ళతో చూడనైనా చూడలేము. వాయువే తనంతట తాను మనలను స్పృశించి, తన ఉనికిని మనకు తెలియజేస్తుంది. ఆకాశం...'రస, గంధ, రూప, స్పర్శ'లనే గుణాలను త్యాగం చేయడంవల్ల, అది మన కళ్ళకు కనిపించకుండా, తను ఉన్నానని మనలను భ్రమింప చేస్తుంది. కేవలం ఒకే ఒక గుణమున్న (శబ్దం) ఆకాశాన్నే మనం చూడలేనప్పుడు.., ఏ గుణము లేని ఆ 'పరబ్రహ్మ' ఎలా ఈ భౌతిక నేత్రానికి కనిపిస్తాడు? అలా చూడాలం టే మన మనో నేత్రాన్ని తెరవాలి. దాన్ని తెరవాలంటే.., పాంచ భౌతిక తత్త్వాలైన గుణాలను, అనగా...ప్రాపంచిక విషయ వాసనలను త్యజించాలి.

# ఉప్పల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఫుట్ బాల్ మ్యాచ్

- లెజెండ్ లియోనెల్ మెస్సి ఉప్పల్ రాక..!
- 13న మ్యాచ్ కు పటిష్టమైన పోలీస్ బందోబస్తు
- మెస్సితో తెలంగాణ సీఎం రిహార్సల్‌లో రేవంత్ రెడ్డి బిజీ



జయభేరి, ఉప్పల్ :

తెలంగాణ రాష్ట్రంలో విశ్వవ్యాప్త క్రీడలకు భాగ్యనగరం వేదిక కానుంది. ఉప్పల్ స్టేడియం మొదటిసారి రెండు ప్రపంచాలను ఒకే చోట కలిపే వేదికగా నిలిచింది. ఈనెల 13వ తేదీన జరగనున్న ఫుట్ బాల్ మ్యాచ్ కు ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఫుట్ బాల్ ఆటగాడు లెజెండ్ లియోనెల్ మెస్సితో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి టీం తెలపడం ఉండడంతో ఈ మ్యాచ్ కు ఎంతో ప్రాధాన్యత సంతరించుకోనుంది. హైదరాబాదులో మొట్టమొదటిసారిగా జరుగుతున్న అంతర్జాతీయ స్థాయి ఫుట్బాల్ మ్యాచ్ కు అన్ని సౌకర్యాలతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఫుట్బాల్ మ్యాచ్ లో ప్రధానంగా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఆటగాడు మెస్సి రావడం ఫుట్బాల్ ఆటగాళ్లకు పండగ వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇప్పటికే ఉప్పల్ పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మ్యాచ్ ను స్వయంగా వీక్షించడానికి ఇతర దేశస్తులు కూడా చేరుకుంటున్నట్లు తెలుస్తోంది. రూ.1750 నుండి రూ.30 వేల వరకు టికెట్ల ధరలు నిర్ణయించారు. ఆన్లైన్లో అందుబాటులో ఉన్న టికెట్ల కోసం క్రీడాభిమానులు పోటీ పడుతున్నట్లు సమాచారం. జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ప్రపంచ ఆటగాళ్లు సైతం ఉప్పల్ వేదికపై ఆడబోయే ఈ ఫుట్బాల్ మ్యాచ్ కి ఉప్పల్ పరిసర ప్రాంతాల క్రీడాభిమానులలో సర్వత్ర ఆసక్తి పెరిగి జనాదరణ పొందుతున్నాయి.. ప్రధానంగా మెస్సి ప్రపంచ స్థాయి ఆటగాన్ని ఇక్కడికి తీసుకురావడానికి తెలంగాణ సీఎం కృషి చేసినట్లుగా తెలుస్తోంది. ప్రధానంగా ఈ మ్యాచ్ కు సంబంధించి వచ్చిన ఆదాయాన్ని మొత్తం పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఈ మ్యాచ్ కి సంబంధించి విరాళాలు వచ్చిన వాటన్నింటిని పేద ప్రజల బాగు కోసం పెద్ద మొత్తాన్ని ఖర్చు చేయనుంది. తెలంగాణ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ అన్ని రంగాల్లో తో పాటు క్రీడా రంగాన్ని కూడా పటిష్టంగా మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నారని పలువురు ఫుట్బాల్ ఆటగాళ్లు ప్రశంసలు వెదజల్లుతున్నారు.

# దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు

- మేడ్చల్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**జయభేరి, మేడ్చల్ :**



అణగారిన వర్గాల స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు మార్గదర్శిగా భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మేడ్చల్ కాంగ్రెస్ నేతలు తెలిపారు. శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత ప్రస్థానానికి మార్గదర్శి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అణగారిన వర్గాల స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు మార్గదర్శిగా భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు నేటితరం యువకులు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుర్గం శివ శంకర్ ముదిరాజ్, రేగు రాజు కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్సిసెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్, మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ, మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బత్తుల శివ కుమార్ యాదవ్, కౌడే మహేష్ కురుమ, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల నాగభూషణం, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటీయూ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

**జయభేరి, మేడ్చల్ :**



డిసెంబర్ 6,8,9 తేదీల్లో జరిగే సిఐటీయూ రాష్ట్ర మహాసభ లను విజయవంతం చేయాలని మేడ్చల్ మండల సిఐటీయూ కార్యదర్శి నరేష్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటీయూ మెడిసిటి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ డిసెంబర్ 7, 8 మరియు 9 తేదీలల్లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర మహాసభలు ఒక ప్రత్యేకమైన వాతావరణంలో జరుగుతున్నాయని, కార్మికుల సమస్యల పైన చర్చించడం కోసం జరిగే ఈ మహాసభలో ప్రధానంగా గత మూడు సంవత్సరాల కాలంలో కార్మిక వర్గం ఏలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నది వాటిపైన మనం ఏ విధంగా పోరాటం చేసాము భవిష్యత్తులో ఎలాంటి పోరాటాలు చేయాలి అనే దానిపైన ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు. నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల పైన చర్చించడం జరుగుతుందని, కార్మికుల యొక్క సమస్యల పైన చర్చించి రాబోయే కాలంలో ఏ విధమైన పోరాటాలు రూపొందించాలని కార్మిక వర్గానికి ఉపయోగపడే చట్టాల కోసం చేయాల్సిన పోరాటాలకు రూపకల్పన చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి దేవేందర్, బుర్క నరసింహ, నర్సింహా, కృష్ణ, వెంకటేష్, భాస్కర్, యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

- మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్
- గుండ్లపోచంపల్లి లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జయభేరి, మేడ్చల్ :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్ అన్నారు. శనివారం డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భేరి ఈశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. గతంలో తను సర్పంచ్ గా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం లో గుండ్లపోచంపల్లి ప్రత్యేక స్థానంలో ఉండాలని 26 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని భేరి ఈశ్వర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, మాజీ ఎంపిటిసి రాజేష్, నాయకులు గడిలా కృష్ణారెడ్డి, మహేందర్, సురేష్‌రెడ్డి, గువ్వ రవి, దొడ్ల మోహన్, మధుసూదన్ రెడ్డి, విజయ్, ఉదయ్ గౌడ్, సంపత్ గౌడ్, వినోద్, వెంకట్, కావలి భాస్కర్, మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తా

- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- కిషన్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విట్యాల మంజుల నరసింహ

**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 06 :**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో అవకాశం ఇవ్వండి. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కిషన్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విట్యాల మంజుల నరసింహ అన్నారు. శుక్రవారం గ్రామంలోని వార్డుల్లో పర్యటించి హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మంజుల నరసింహ మాట్లాడుతూ; గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. గ్రామం నుండి రామేశ్వరం వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయించడం కాకుండా ఐమాస్ట్ లైట్లు సైతం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఇప్పటికే గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం కాకుండా అంత్యక్రియలకు సైతం ఆర్థిక సహాయం చేసినట్లు గుర్తు చేశారు. గ్రామ ప్రజలందరూ తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.
అన్నా మీ ఓటు నాకే వేయండి.. అక్క.. తమ్ముళ్లు.. చెల్లెలు మీ అమూల్యమైన ఓటు హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు వేసి నన్ను ఆశీర్వదించాలని ఓటర్లను సర్పంచ్ అభ్యర్థి వేడుకున్నారు. ప్రజా సమస్యలే పరమావధిగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తూ పరిష్కారం దిశగా ముందుకు వెళ్తున్నానని.. తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని ఓటర్ దేవుళ్లను వేడుకున్నారు. గతంలో తాను ఎంపీటీసీగా పోటీ చేశానని.. రాజకీయ అనుభవం ఉంది అని.. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని ఓటర్ మహాశయులను వేడుకున్నారు. సర్పంచి పదవిని దక్కించుకునేందుకు ఇతర రాజకీయ పార్టీల నేతలు ఎన్నో మాయమాటలు చెబుతుంటారని వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని మీకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ లక్ష్యంగా పనిచేస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను వేడుకున్నారు. తాత నీ ఓటు నాకే వెయ్యి.. అవ్వ మీ అమూల్యమైన ఓటును వేసి మీ మనవరాలు మంజులను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.



# అంబేద్కర్ సేవలు మరువలేనివి

- అతి పెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం
- మాల మహానాడు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సవాల వినోద్ కుమార్

**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 06 :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ సేవలు మరువలేనివని రంగారెడ్డి జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షుడు సవాల వినోద్ కుమార్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఫరూక్ నగర్ హరిజనవాడ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ; ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగం అతి పెద్ద రాజ్యాంగం అని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం అంటే అనేక విషయాలు పొందుపరిచి అందరూ సమానంగా మెరగాలని ఆ రోజుల్లోనే సూచించారని అన్నారు. రాజకీయ రంగంలో కూడా అంబేద్కర్ స్ఫూర్తిదాయకంగా యావత్ ప్రపంచానికి నిలిచారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 06 :**

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో చనిపోయిన ఆవశేఖర్ దశదినకర్మలో పాల్గొని శేఖర్ కు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. మాహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మతో శేఖర్ కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడించిన విష్ణువర్ధన్ రెడ్డి. శేఖర్ కు న్యాయం జరిగే విదంగా శేఖర్ మరణానికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విదంగా డీసీపీతో మాట్లాడుతానని అరుణమ్మ హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ; రాజకీయాల కోసం వ్యక్తుల ప్రాణాలు తీయడం దుర్మార్గమని అన్నారు. బిజెపి నాయకుల జోలికి ఎవరైనా వస్తే ఖబర్దార్ అని అన్నారు. శేఖర్ మరణానికి కారణమైన ఏ ఒక్కరిని కూడా వదిలే ప్రసక్తి లేదని వారికి చట్టపురమైన కఠినాతి కఠినమైన శిక్షలు పడతాయని శేఖర్ కుటుంబానికి అన్ని విధాల బిజెపి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మిద్దె గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిజిసి ఘనపూర్ లో అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలు

- స్థానిక ప్రిన్సిపాల్ డీ రజిని ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్
- జిల్లా బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ హాజరు

**జయభేరి, ఘట్కేసర్, డిసెంబర్ 6 :**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మండల్ ఘనాపూర్ పరిధిలో ఉన్నటువంటి చైల్డ్ గైడెన్స్ సెంటర్ (సిజిసి ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని 3 రోజు ఎగ్జిబిషన్ స్టాల్స్ తదితర కార్యక్రమాలు పర్యవేక్షించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బి బ్లాకు అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్. ఈ మేరకు ముఖ్య అతిధులుగా జిల్లా బీబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఉపసర్పంచ్, స్థానిక ప్రిన్సిపాల్ డీ రజిని తదితరులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఈ పిల్లలకు విద్య జీవన అభివృద్ధి నేర్పించడంతో పాటు వారి జీవనోపాధి కోసం స్పెషల్ ఎడ్యుకేషన్ లో మేలుకువలు ఇచ్చి టెన్ ప్లస్ టు లేదా ఇంటర్మీడియట్ వరకు చదివించి వారి జీవనోపాదితో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తయారు చేసి పంపించడం అనేది మామూలు విషయం కాదు.కాబట్టి ప్రిన్సిపాల్, స్టాఫ్, సిబ్బంది తదితరులను ప్రత్యేకించి అభినందించారు. అదేవిధంగా సీజీసీ సంస్థ కోసం ఎల్లవేళలా మేము సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిజిసి సెంటర్ యాజమాన్యం,స్టాఫ్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

# కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జక్క



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని శాలువాతో సత్కరిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అయన ప్రజాసేవ, పట్టుదల, నగరాభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో భవిష్యత్ కార్యాచరణపై సుస్థిర నిర్ణయాలు తీసుకోనున్నట్లు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షులు ప్రభు,రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్‌గౌడ్, మధుసూదన్ రెడ్డి, జోసెఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి. ప్రభుత్వ విప్



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 06 :**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు బొత్త రాములు, భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 06:**

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామానికి పాంగల కిష్టయ్య, కొంపల్లి బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాలకు మాజీ సర్పంచ్ సక్కుల మోహన్ రెడ్డి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జూపల్లి కనకరాజు, పాంగల బాలకృష్ణ, రాళ్ల బండి సుగ్రీవ చారి, దాసరి శ్రీశైలం యాదవ్, దేశ పాండే బాలయ్య, దాసరి సద్గురువులు, జాగిల్లపురం సతీష్, గుంటి శ్రీశైలం పాల్గొన్నారు.



## బ్యాలెట్ పేపర్ల పరిశీలన

జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 06 :

యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు గౌతమి,జిల్లా ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం కార్యాలయంలో సిద్ధంగా ఉంచిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, తప్పులకు ఆస్కారం ఇవ్వొద్దని అధికారులకు సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై ఎంపీడీఓ నవీన్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహసీల్దార్ గణేష్ నాయక్, ఎంపీఓ చంద్రశేఖర్, ఏఈపిఆర్ పూర్ణ చందర్ రావు, ఈసీ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అండతో గ్రామ అభివృద్ధి చేస్తాం

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మంగ సత్యనారాయణ, చీర శ్రీశైలం, కళ్ళెం జహంగీర్ గౌడ్, ఒగ్గు రవళి-రాణా ప్రతాప్, కేలత- నరసింహులు, ఎడ్ల రాంరెడ్డి



జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 06 :

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని మల్లాపురం, బహుపేట, మాసాయిపేట, కాచారం,పెద్దకందూకూర్, వంగపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డు అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మంగ సత్యనారాయణ, చీర శ్రీశైలం, కళ్ళెం జహంగీర్ గౌడ్, ఒగ్గు రవళి రాణా ప్రతాప్, కేలత నరసింహులు, ఎడ్ల రాంరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయని ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే అమలు చేసిందని తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కర్రె వెంకటయ్య



జయభేరి, యాదగిరిగుట్ట డిసెంబర్ 06:

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో యాదగిరిగుట్ట మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్రె వెంకటయ్య శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలో వార్డు మెంబర్లతో సభ్యులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి కర్రె వెంకటయ్య ఓటును అభ్యర్థించారు. సర్పంచ్ అభ్యర్థి కర్రె వెంకటయ్య మాట్లాడుతూ.. ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే మల్లాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని ప్రజలకు వాగ్దానం చేశారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం పెద ముషిడివాడ పంచాయితి శివారు పచ్చి కూరవానిపాలెం నక్క వాని పాలెం గ్రామాలలో పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాల మేరకు గ్రామ ఉపసర్పంచ్ అలమండ నారాయణరావు వైస్సార్సీపీ మండల పార్టీ ఎగ్జ్యూకిటివ్ మెంబర్ నారపిన్ని శ్రీనువాసరావు ల ఆద్వర్యంలో రాష్ట్రములో జరుగుతున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రములో ప్రభుత్వ మెడికల్ కాలేజీలన్ని ప్రవేటుపరం చెయ్యడానికి ప్రయత్నం చేస్తుందని దీనిపై నిరసనగా రాష్ట్రములో వైస్సార్సీపీ ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు కోనరామారావు, మండల పార్టీ జనరల్ సెక్రటరీ నందవపు శ్రీనివాస్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కలవలపల్లి సత్యన్నారాయణ, వడ్డాది నాగరాజు, బలిరెడ్డి అప్పలనాయుడు, కోనేటి నాగేష్, కోనేటి వీరలింగం, కండిపల్లి సతీష్, అలమండ కుమార్, రాజేష్, శ్రీను, సోమేష్, షన్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి నిత్యరాబడి

- స్వామివారి సేవలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 06:



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో నిత్యపూజలు కొనసాగుతున్నాయి. శనివారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రో క్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ,స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.
అనంతరం యాదాద్రి కొండపైన కొలువైన శ్రీ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక



పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్య పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీనారసింహుడి నిత్యరాబడి..

యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారికి నిత్య రాబడిలో భాగంగా శనివారం రూ.26,09,527 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,89,000, బ్రేక్ దర్శనం ద్వారా రూ. 1,64,400, విఐపి దర్శనం ద్వారా రూ.3,15,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.4,09,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.54,232, ప్రసాద విక్రయం ద్వారా రూ.10,42,895, కల్యాణకట్ట ద్వారా రూ.52,000తో పాటు వివిధ శాఖలు, పాతగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయం ద్వారా ఆలయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

శ్రీవారి సేవలో పిసిసి అధ్యక్షుడు..

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు. అంతకు ముందు ఆయనకు స్థానిక కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు.



## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రివర్యులు బహిరంగ సభ ఉండడం కారణం చే ముందస్తు బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉన్నదని BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. అరెస్టు అయిన వాళ్లు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు పొట్ట మధు, జమీర్ తదితరులను అరెస్ట్ చేసి స్టేషన్ తీసుకెళ్లిన పోలీసు బృందం.

## అవకాశం ఇస్తే వార్డును నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతా


- గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా
- ఒకటవ వార్డు మెంబర్ అభ్యర్థి వేముల చంద్రశేఖర్



జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 06 :

నన్ను గెలిపిస్తే వార్డును నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతా. ప్రజా సమస్యల కోసం ప్రతి క్షణం అందుబాటులో ఉండి అన్ని సమస్యలను ఎల్లవేళల పరిష్కరిస్తానన్న చంద్రశేఖర్. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నాగులపల్లి గ్రామం ఒకటవ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి వేముల చంద్రశేఖర్ తనను గెలిపిస్తే వార్డుని నెంబర్ వన్ గా తీర్చిదిద్ది వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఓటర్లు తనకు అవకాశం ఇస్తే అభివృద్ధికి కృషి చేస్తా అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో పని చేస్తానని పేర్కొన్నారు.

## జీవీఎంసీ 79వ వార్డులో అంబేద్కర్ జయంతి వేడుకలు



జయభేరి, పరవాడ:

జీవీఎంసీ 79 వ వార్డు పరిధి లంకెలపాలెం ఎస్సీ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సేవా సంఘ సభ్యులు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 79వ వార్డు కార్పొరేటర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన్ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు అప్పికొండ వెంకటరమణ, నరసింగరావు, కృష్ణ, తేరపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిటిలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

- పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ విజ్ఞప్తి

జయభేరి, పరవాడ:



పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలన్న గతం లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విశాఖ ఫార్మాసిటీ ఎం.డి లాల్ కృష్ణ ను మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ కోరారు. ఈ మేరకు సంస్థ మేనేజ్‌మెంట్‌కు ఆయన శనివారం స్థానిక నాయకులు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి , మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికుడు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజుతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ గతంలో ముత్యాలమ్మపాలెం గ్రామ ప్రజలు, ముఖ్యంగా మత్స్యకార సమాజం జీవనోపాధి కోసం సంస్థ ప్రతినిధులతో అనేకసార్లు చర్చలు జరిపారని గుర్తు చేశారు. ఆ సమయంలో గ్రామ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని సంస్థ హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటి వరకు ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదని అన్నారు.
ఉద్యోగాలు ఇవ్వడంలో పారదర్శకత, నిష్పాక్షికత, రాజకీయ సంబంధం లేకుండా నియామకాలు చేపట్టాలని సంస్థ యాజమాన్యాన్ని కోరారు. స్థానికుల హక్కులను గౌరవిస్తూ, సంస్థ గ్రామ ప్రజల మధ్య నమ్మకాన్ని నిలబెట్టడంలో ఈ హామీ అమలు మైలురాయిగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణ యువతకు ఉపాధి లభిస్తే జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాక, సంస్థ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం పెరుగుతుందని తెలిపారు.
ఈ యొక్క కార్యక్రమంలో వై.సి.పి నాయకులు బొంది అచ్చిబాబు, గంజి సురేష్, సురాడ మసేను, సురాడ ఎల్లజి, సురాడ నూకరాజు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకుల నిర్లక్ష్యం మూతబడిన సామాజిక మరుగుదొడ్లు

- వృధాగా పోతున్న ఎన్టీపీసీ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు

జయభేరి, పరవాడ:




మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామంలో గత ప్రభుత్వంలో ఎన్టీపీసీ సీస్సార్ నిధులతో 17 లక్షలు నిధులుతో నిర్మించిన గ్రామ సామజిక మరుగుదొడ్లు పంచాయతీ అధికారులు, పాలకమండలి నిర్లక్ష్యం వలన గత కొన్ని నెలలుగా మూతపడే ఉన్నాయి.పంచాయతీకి చుట్టుపక్కల ఫార్మా,ఎన్టీపీసీ కంపెనీల నుంచి సీస్సార్ నిధులను రాబోట్టుకొని గ్రామంలో అభివృద్ధి పనులు చెయ్యించుకోవడంలో ఉన్న శ్రద్ధ ఆ నిధులుతో నిర్మించిన నిర్మాణాల నిర్వహణపై పాలక నాయకులు,అధికారులు బాధ్యత తీసుకోకపోవడం వారికి ఆ నిధులుపై ఉన్న చిత్త శుద్ధి ఎంతోనని దానికి ఉదాహరణగా ఆ నిధులుతో నిర్మించిన ఈ మరుగుదొడ్లు మూసివేతే నిధర్శనగా గ్రామస్థులు చూపుతున్నారు.పరవాడ గ్రామంలో మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న వాళ్ళకి వీలుగా,మంగళవారం సాగే ఊరి సంత వ్యాపారులకి,సంతకీ వచ్చే వాళ్ళకి ఇబ్బంది లేకుండా గత పాలకుల మంచి నిర్ణయం,కృషితో విడుదల అయ్యిన నిధులుతోనిర్మించిన ఈ సామజిక మరుగుదొడ్లు ఇలా పనికి రాకుండా మూసివేసి ఉండడంతో గ్రామంలో ప్రజలు అధికారులు,నాయుకులుపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికయినా పాలకులు,అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి మరుగుదొడ్ల నిర్వహణపై చూపుతున్న సాకులను పక్కన పెట్టి ముసివేతలో ఉన్న సామాజిక మరుగుదొడ్లలను ఉపయోగంలోకి తెచ్చే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు పాలకలను,అధికారులను కోరుతున్నారు.

## గొల్లగుంట ముస్లీం శ్మశానవాటికలో ప్రహరి నిర్మాణ పనులుపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

జయభేరి, పరవాడ .



పెందుర్తిలో శనివారం ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యాక్రమంలో పరవాడ మండలం, రావాడ పంచాయతీ, గొల్లగుంట గ్రామానికి చెందిన ముస్లీం మైనారిటీలు వారి శ్మశానవాటికలో నిలిచిపోయిన ప్రహరి నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేయించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పరవాడ మండలం రావాడ గ్రామ పంచాయతీ పరిధిలో సంబంధించిన శ్మశానవాటికలో పూర్వం నుండి ముస్లీం సాంప్రదాయాల ప్రకారం సమాధులు చేస్తున్నామని. శ్మవానవాటికలో పూరాతన 400 ఏళ్ళ నాటి ముస్లీం పూర్వీకుల సమాధులు ఉన్నాయని ఇంతటి ప్రాచీనమైన శ్మశానవాటికను కొంత మంది భూ రికార్డుల్లో నమెదు చేసుకొని కబ్జాకు పయత్నం చేస్తున్నట్లు వినతిపత్రంలో తెలిపారు రావాడ పంచాయతీ ఆధ్వర్యంలో గొల్లగుంట శ్మశానవాటికలో పనులు ప్రారంభించారని కోలమ్స్ వరకు కాంక్రీట్ పుటింగ్ పనులు జరిగాయని దాని తరువాత పనులు నిలిచిపోయాయని అవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రహరీ నిర్మాణం కొరకు రూ.18లక్షలు అంచనా వ్యయం వేశారని అందులో పంచాయతీ నిధులను రూ.5లక్షలు మంజూరు అయినట్లు ప్రహరి పనులు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారని పెర్కొన్నారు. అధికారులపై వచ్చిన ఒత్తిడి కారణంగా పనులు నిలిపివేసినట్లు గ్రామస్థులు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యను అడిగి తెలుసుకొని త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ముస్లీం మైనార్టీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆలీ, మౌలాలి, మదీనా, అన్సార్, మహమ్మద్ రఫీ, షేక్ తోపిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భారీ విరాళం

- 50 లక్షల భారీ విరామం నేను ఊహించలేదు
- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- నాట్కో కంపెనీ ఔదార్యం..
- కళాశాలను నూతన టెక్నాలజీతో నిర్మిస్తానన్న ఎమ్మెల్యే

జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 06 :



ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భారీ విరాళం. నాట్కో కంపెనీ ఔదార్యంతో 50 లక్షలు విరాళం సంతోషకరం అన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అందరి విరాళాల ద్వారా భారీ ఎత్తున భవనాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కళాశాల కోసం ఇప్పటివరకు ఎందరో స్వచ్ఛందంగా విరాళాలను పెద్ద ఎత్తున ప్రకటించారు. మొట్టమొదటిసారి పరిసర ప్రాంతంలో ఉన్న నాట్కో పరిశ్రమ యాజమాన్యం స్పందించి ఏకంగా 50 లక్షల రూపాయల భారీ విరాళాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా చెక్కును అందించడం పట్ల పలువురు కంపెనీ యజమాని అభినందించారు. శుక్రవారం నాట్కో కంపెనీ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, మేనేజర్ సత్య నారాయణ చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు 50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్మాణాన్ని మ్యాప్ ద్వారా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా వారికి చూపించారు.

### విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తు కోసమే నూతన కళాశాల ఏర్పాటు

కళాశాల నిర్మాణం కోసం అహర్నిశలు పాటుపడుతున్నానని ఇందులో నా స్వార్థం ఏమీ లేదని గ్రహించిన నాట్కో యాజమాన్యం 50 లక్షల రూపాయలు భారీ విరాళంగా అందజేయడం ఊహించనీ పరిణామమని ఎమ్మెల్యే అన్నారు. నాట్కో పరిశ్రమ ఈ ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఎన్నో నిర్వహించిందని కొత్తూరు ఉమ్మడి మండలంలో ఎన్నో ఉన్నతమైన పాఠశాలలు ఇతర విద్య మౌలిక సదుపాయాలు కల్పించిందని ఇంకా అనేక సామాజిక సేవలు ఔషధ రూపంలో ఇంకా ఇతర వస్తు రూపేనా చేసిన సందర్భాలు ఉన్నాయని అయితే పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తున్న కళాశాల భవనం గురించి తెలుసుకున్న నాట్కో యాజమాన్యం స్పందించి తన సంకల్పానికి సహకారం అందజేసేలా పెద్ద ఎత్తున 50 లక్షల విరాళం ప్రకటించడం గొప్ప విషయం అని ఆ కంపెనీకి ఈ ప్రాంత ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. నాట్కో కంపెనీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయనప్పటికీ కొంతమంది కంపెనీపై లేనిపోని అవాకులు చావాకులు మాట్లాడతారని ఇవి సరికావని వారు చేసే సామాజిక సేవ కార్యక్రమాలు కూడా చూడాలని పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే శంకర్ సంకల్పం గొప్పది..

ఎమ్మెల్యే శంకర్ ఎంతో గొప్ప ఉద్దేశంతో ఈ ప్రాంత నిరుపేద విద్యార్థులకు సకల సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలన్న మంచి సంకల్పంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని దాతల సహకారంతో కడుతున్నారని ఇది తమకు ఎంతో నచ్చిందని నాట్కో కంపెనీ ప్రతినిధులు లక్ష్మీనారాయణ సత్య నారాయణలు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం ,చెంది తిరుపతి రెడ్డి, సాయి కృష్ణ, మహ్మద్ ఇబ్రహీం,శ్రీనివాస్ యాదవ్, రాజేందర్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, సీతారాములు ,అర్జున్ ,లక్ష్మణ్ మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్ ,సోలీ పూర్ అనిల్ ,రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భారత జాతికి మార్గదర్శకుడు

- అలియబాద్ లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం
- తుంకి రమేష్

జయభేరి, మేడ్చల్ :



దేశానికి రాజ్యాంగాన్ని అం దించిన మహనీయుడు డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ అని అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ అన్నారు. శనివారం శామీర్ పేట్ మండల కేంద్రంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం తుంకి రమేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. దళిత కుంటుబం నుంచి వచ్చి అణగారిన వర్గాలకు చెందిన ప్రజల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా నిలిచారన్నారు. ఆయన జీవితాంతం దళిత జాతి సంక్షేమం, స్వేచ్ఛ కోసం ఎంతో కృషిచేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి డైరెక్టర్ తుంకి భిక్షపతి , దళితసేన జిల్లా ప్రధానకార్యదర్శి తుంకి మల్లేష్ , మాజీ సర్పంచ్ కంఠం కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేడి మల్లేశ దళితసేన నాయకులు వజ్జల మురళి, మాజీ ఉప సర్పంచ్ బాన్సిలల్, ఊరడి వెంకటేష్, ముద్దం వీర రెడ్డి, తుంకి స్వామి, బొమ్మర్ల నాగరాజు, బొమ్మార్ల శ్రీకాంత్ నీరుడి బాలేశ్, కనకాల విష్ణు, బుర్కా వెంకటేష్, పరశురామ్, ప్రవీణ్, గాదె యాదగిరి, నీరుడి భాను, తదితరులు పాల్గొన్నారు.



# సాయి ఈశ్వరాచారి మరణం తీరని లోటు...

- ఈ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఆర్. కృష్ణయ్య డిమాండ్

జయభేరి, హైదరాబాద్ :

BCల హక్కుల సాధన కై ఆత్మాహుతి చేసుకుని, చికిత్స పొందుతూ మరణించిన సాయి ఈశ్వరాచారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ee సందర్భంగా ఆయన మాట్లాడుతూకుటుంబానికి ₹2 కోట్ల నష్టపరిహారం అందజేయాలని,500 గజాల స్థలం కేటాయించాలని,కుటుంబ సభ్యుల్లో ఒకరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సాయి ఆత్మకు శాంతి చేకూరేందుకు స్థానిక ఎన్నికలు వాయిదా వెయ్యాలి. నిర్వహించాలని, బిసిలకు 42% రిజర్వేషన్లతోఎన్నికలు జరపాలని డిమాండ్ చేసారు.సాయి ఈశ్వరాచారి పార్థివదేహాన్నిసందర్శించి ఘన నివాళులు అర్పించిన వారిలో ఆర్. కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, గుజ్జ సత్యం, డా. ర్యాగా అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు. బిసి రిజర్వేషన్ల అమలు, ప్రయోజనాల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే ఈ విషాదానికి కారణమని నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.జగద్గిరిగుట్ట బీరయ్య నగర్‌లోని ఆయన నివాసానికి శనివారం నాడు చేరుకున్న బిసినాయకులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. సాయి ఈశ్వర్ ను స్మరిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా పెద్దఎత్తున్న నినాదాలతో ప్రాంతమంతా హోరెత్తించారు. సాంస్కృతిక కళాకారులూ ఉద్యమ పాటలు పాడారు. "సాయి ఈశ్వరాచారి త్యాగం వెలకట్టలేనిది. ప్రజల ఆవేదనను ప్రభుత్వం తేలికగా తీసుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. . ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం," అని కృష్ణయ్య తెలిపారు. స్థానిక ఎన్నికలను వెంటనే వాయిదా వెయ్యాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తోని ఎన్నికలు జరపాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనువిప్పు తెచ్చుకొని కామారెడ్డి బి.సి డిక్లరేషన్ లోని హామిలన్ని నేరవేర్చలన్నారు. రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ" సాయి ఈశ్వరాచారి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. ఇంత గంభీరమైన సంఘటన జరిగినా ప్రభుత్వం స్పందించకపోవడం, నియంత్ర వైఖరికి నిదర్శనం అన్నారు. సాయి కుటుంబాన్ని ప్రభుత్వం సముచితంగా ఆదుకోవాలని ఇప్పటికైనా ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్ణయాలు వెంటనే చేపట్టాలని అయన కోరారు. జాతీయ BC సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ "బిసిల హక్కుల సాధన కోసం ప్రాణత్యాగాలు చేసే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం అన్నారు. సాయి ఈశ్వర్ మరణం తెలంగాణా ప్రభుత్వంకు తీవ్రమైన హెచ్చరిక," అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ "మన హక్కుల కోసం పోరాటం చేస్తున్న BC-బహుజన యువకులు ఇలాంటి చర్యలకు దిగడం మన సమాజానికి ఎంతో బాధాకరం. తెలంగాణ సాధనలో 1,200 మందికి పైగా BC, బహుజన, వంచిత వర్గాల బిడ్డలు ప్రాణాలు అర్పించారు. ఇక చాలు... ఇక నుంచి బలిదానాలు కాదు —— పోరాటమే మార్గం," అని స్పష్టం చేశారు.

# సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా.. ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 6 :



ఈ దేశంలో ప్రపంచంలోనే అత్యంత కుబేరులు ఉన్నారని.. అలాగే అత్యంత పేదరికం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల కన్నా ఈ రౌండ్ టేబుల్ మీటింగ్‌లో అర్థవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఈరోజు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. ఆ మహనీయుడు అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించామన్నారు.ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ల లో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని కేటీఆర్ తెలిపారు. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని పేర్కొన్నారు. ఈ దేశంలో 92 శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. పేదవారి సంక్షేమాన్ని కేసీఆర్ ఎన్నడూ విస్మరించకుండా మానవీయ కోణంలో ఆలోచించారని తెలిపారు. సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్లలో రూ. 3500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తుచేశారు. కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారని గుర్తుచేశారు. కనీసం పాలకుల్లో చలనం వస్తుందని కేసీఆర్ ఆనాడు పార్టీ తరఫున సాయం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పరంగా సాయం చేశారని తెలిపారు.నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయ్యిందని తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకు రాబట్టే ఫలితాలు సాధించిందని పేర్కొన్నారు. అలాంటి వాటిపై ఈ దేశంలో చర్చ జరగదని అన్నారు. అన్నింటికీ మందు పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వకపోవడమే అని తెలిపారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని అన్నారు.మోనోపలీ (ఏకాఛత్రాధిపత్యం) వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందో, ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని కేటీఆర్ తెలిపారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయని తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలను కేంద్ర ప్రభుత్వం కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని అన్నారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదని తెలిపారు. కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్‌పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లుగా మారాయని అన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని అన్నారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఏ కార్మిక సంఘంతో కలిసి బీఆర్‌టీయూ () పనిచేసినా అభ్యంతరం లేదని తెలిపారు. ఇప్పుడు ఏ ఎన్నికలు లేవు, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని పేర్కొన్నారు.లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందని చెప్పారు.సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.





# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

జయభేరి, మేడ్చల్ :

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ అర్జున్ సూచించారు. శనివారం మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ లోక్ అదాలత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి అర్జున్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ సూచనలతో ఈనెల 6న జాతీయ లోక్ అదాలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సివిల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్, డబ్బులకు సంబంధించిన ఇతర కేసులతోపాటు, రిలిటిగేషన్, వాహనాల చలాన్లు, రాజీకి ఆమోదయోగ్యమైన కేసులను ఈ అదాలత్ లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి, అడ్వకేట్ శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శామీర్ పేటలో రోడ్డు ప్రమాదం



జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ జిల్లా శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ చౌరస్తా దగ్గర ఘోర రొడ్డు ప్రమాదం జరిగింది. అలియాబాద్ నుంచి శామీర్ పేట వైపు వెళ్తున్న ట్రాక్టర్ను శామీర్ పేట నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ట్రాక్టర్ అదుపు తప్పి రాంగ్ రూట్లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఆకాష్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద ధాటికి ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలైంది. ఈ ప్రమాదంతో రాజీవ్ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇరువైపుల కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాక్టర్ను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్ను క్లియర్ చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిస్కారం కొరకు ముఖ్యమంత్రికి వినతి



జయభేరి, దేవరకొండ :


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ ఆధ్వర్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండకు వేంచేయుచున్న సందర్భంగా వారి పెండింగ్ సమస్యల పరిస్కారం కొరకు శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ద్వారా సమస్యల పరిస్కారం కొరకు వినతి పత్రము ఈ రోజు క్యాంపు కార్యాలయం వద్ద అందజేయడం జరిగినది. సమస్యలు హెల్త్ కార్డు ద్వారా ఉచిత వైద్య సౌకర్యం. కరువు బత్యం 5 విడతలు మంజూరు. PRC మంజూరు చేస్తూ 30శాతం ఫిట్మెంట్ అమలుచేయాలి. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి అందజేసి సమస్యల పరిస్కారమునకు ప్రయత్నం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,తాడూరు సత్యనారాయణ, నక్క వెంకటనారాయణ, అప్పం వీరయ్య, పెసర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి నిర్వహించినారు. అధ్యక్షుడు NVT, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయులని మరువరాదని,డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్పతనం అతని బహుముఖ ప్రతిభలో ఉందని ఆయన భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్త, మరియు దళిత, మహిళా, కార్మిక హక్కుల కోసం పోరాడిన వ్యక్తి. కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక సమానత్వానికి, అణగారిన వర్గాల సాధికారతకు తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, చంద్రశేఖర్, శేఖర్, రాంబాబు, రమేష్, సత్యం, రవి, సుందర్ రాజకుమార్, శ్రీకాంత్, పవన్, ప్రవీణ్, SPR స్కూల్ విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# 350 కోట్లతో విలాస భవనం

సొంతిల్లు ఓ కల. ఎంత చెట్టుకు అంత గాలి అన్నట్టుగా, కెపాసిటీని బట్టి ఆ కలను సాకారం చేసుకుంటూవుంటారు జనం. అలాగే మన కపూర్ కపుల్ రణబీర్అలియా తమ కెపాసిటీని బట్టి ఇల్లు కట్టేసుకున్నారు. దాని విలువ అక్షరాలా 350కోట్లు. ముంబాయిలోని ప్రతిష్ఠాత్మక కృష్ణరాజ్ బంగ్లా స్థానంలోనే ఈ కొత్త ఇల్లును కట్టుకున్నారు ఈ యువజంట. ముంబైలోని సినీ ప్రముఖులందరి ఇళ్లకంటే ఖరీదైన ఇల్లు ఇదేనని టాక్. సంప్రదాయాన్నీ, ఆధునికతనూ మేళవిస్తూ నిర్మించుకున్న ఈ కలలసౌధం ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. దీని సెక్యూరిటీ ఫీచర్లు కూడా మామూలుగా లేవు. ఓ మోస్తరు భూకంపాన్ని సైతం తట్టుకునేంత పటిష్టంగా ఈ ఇల్లు నిర్మించబడింది. మొత్తం ఇది ఆరు అంతస్తుల భవంతి. వీటిలో గ్రౌండ్ ఫ్లోర్, మూడో అంతస్తును విల్లాలుగా రూపొందించారు. మొత్తం ఈ జంటకు ఆరు కార్లు ఉన్నాయి. వీటితోపాటు ఓ పదిహేను కార్లను కూడా పార్క్ చేసుకునేంత పార్కింగ్ ప్లేస్ కూడా ఈ భవంతిలో ఏర్పాటు చేశారు. ఇందులో ఓ ఫ్లోర్ పూర్తిగా తన తల్లి నీతూసింగ్‌కు కేటాయించాడట రణబీర్. ఒక ఫ్లోర్ తన కుటుంబం కోసం. అంటే.. తను, అలియా, పాప కోసం అనమాట. మరో ఫ్లోర్ కేవలం కథలు వినడానికి. మిగతా ఫ్లోర్సన్నీ అతిథులకు.. ఇలా కేటాయించారట. భవనం కోసం వాడిన అద్దాలు, ఫర్నీచర్‌ను ఇటలీ నుంచి తెప్పించారు. ఇక కిచెన్‌కు సంబంధించిన సామాన్లు, యాక్ససిరీస్ అన్నీ నెదర్లాండ్ నుంచి దిగుమతి చేశారు. ఈ భారీ భవంతిలో రెండు స్విమ్మింగ్ పూల్స్. వాటిలో రణబీర్, అలియా ఫ్లోర్‌లో ఒకటి, రెండోది టెర్రస్ పైన. టెర్రస్ గార్డెనింగ్ కోసం ఏసియా దేశాల నుంచి మొక్కల్ని తెప్పించారు. ఇక ఈ భవంతిలో అత్యంత ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది ఒకటుంది. అదే.. హాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం. ఆయోధ్య బాలరాముడి విగ్రహాన్ని చెక్కిన అర్జున్ యోగిరాజ్‌తో ఈ విగ్రహాన్ని చెక్కించారు. రెండున్నర అడుగుల పీఠంపై నాలుగు అడుగుల ఎత్తులో ఈ వినాయకుడు కొలువుతీరి ఉంటాడు. అదనమాట విషయం. పిండికొద్దీ కొట్టె.. డబ్బు కొద్దీ విలాసం అంటే ఇదే.

# సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్?



అగ్ర నటుడు వెంకటేష్ నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలిచి దాదాపు 300కోట్లకుపైగా వసూళ్లతో రికార్డు సృష్టించింది. వెంకటేష్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా సీక్వెల్‌కు రంగం సిద్ధమవుతున్నట్లుగా తెలిసింది. ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే.

ఈ చిత్రానికి 'బంధుమిత్రుల అభినందనలతో' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు టాక్. ఇక దర్శకుడు అనిల్ రావిపూడి ఇటీవలే చిరంజీవితో 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాన్ని పూర్తి చేశారు. సంక్రాంతి బరిలో ఈ సినిమా రానుంది. ఈ నేపథ్యంలో వెంకటేష్‌త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ పట్టాలెక్కే అవకాశముందని వార్తలు వినిపిస్తున్నాయి. దిల్‌రాజుసురేష్‌బాబు సంయుక్తంగా ఈ సీక్వెల్‌ను తెరకెక్కించబోతున్నారని, వచ్చే వేసవిలో ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశముందని తెలుస్తున్నది.



# ఒరేయ్ బంటీ..! హాట్‌నెస్‌కు కేరాఫ్ అడ్రస్..

ఆమె అవనీత్ కౌర్. చైల్డ్ ఆర్టిస్టుగా ఉన్నప్పుడు లైఫ్ బాయ్ యాడ్‌తో పాటు మరికొన్ని యాడ్స్‌లోనూ ఈమె నటించింది. అంతేకాదు.. టీవీ షోలు, పలు సీరియల్స్‌లో నటించి మెప్పించింది. అలాగే పలు డ్యాన్స్ షోలలోనూ అదరగొట్టే డ్యాన్స్ పెర్ఫార్మన్స్‌లు చేసింది. మ్యూజిక్ వీడియోలతో పాటు పలు సీరియల్స్‌లో స్పెషల్ అప్పియరెన్స్‌లు ఇచ్చింది. 'మర్దానీ' సినిమాలో మీరా అనే పాత్రలో నటించి ప్రేక్షకులకు బాగా దగ్గరయింది అవనీత్ కౌర్. 'టికు వెడ్స్ షేరు' అనే సినిమాతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత 'లవ్ కి అరేంజ్ మ్యారేజ్' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అలాగే 'లవ్ ఇన్ వియత్నాం' అనే మూవీతో ఆకట్టుకుంది. 'బబ్బర్ కా తబ్బార్', 'బందిష్ బండిట్స్' అనే రెండు వెబ్ సిరీస్‌లలో నటించి తన నటనకు గానూ మంచి మార్కులు తెచ్చుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న అవనీత్ కౌర్.. ఎప్పటికప్పుడు వెకేషన్లకు వెళ్తూ గ్లామరస్ ఫోటోలతో కుర్రాళ్లకు కునుకులేకుండా చేస్తోంది. గ్లామర్ షోకు ఏమాత్రం హద్దులేవని పోజులు ఇస్తోంది. కాగా, ప్రస్తుతం ఈమె హాట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. లేట్ ఎందుకు మీరూ ఓసారి లుక్కేయండి.



# సినిమాల్లో క్యూట్ గర్ల్.. బయట మాత్రం హాట్ బాంబ్..

ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది. ఆమె అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది. అర్జున్ రెడ్డి సినిమా తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు. ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.

# 35 ఏళ్ల తర్వాత 'ఛాంపియన్' లో
## కీలక పాత్రతో నందమూరి కళ్యాణ్ చక్రవర్తి రీఎంట్రీ



స్వప్న సినిమాస్ ఎల్లప్పుడూ కొత్తదనం ఉన్న కథలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్నమైన కథాంశాలు, అద్భుతమైన క్రియేటివ్, కాస్టింగ్ సెలెక్షన్స్ తో ముందుకు సాగుతోంది. వారి తాజా చిత్రం 'ఛాంపియన్' జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందుతున్న పీరియడ్ స్పోర్ట్స్ డ్రామా. అనంది ఆర్ట్ క్రియేషన్స్ , కాన్సెప్ట్ ఫిలిమ్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో కూడా స్వప్న సినిమాస్ తమ ప్రత్యేకతని కొనసాగిస్తోంది. యంగ్ ఛాంప్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ సంచలనం అనశ్వర రాజన్ తెలుగు సినిమాల్లోకి అడుగుపెడుతుంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్ ఇచ్చారు. 80వ దశకంలో తన నటనతో ప్రేక్షకులను అలరించిన నందమూరి కల్యాణ్ చక్రవర్తి కం బ్యాక్ ఇస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మెగాస్టార్ చిరంజీవి లంకేశ్వరుడు సినిమాలో ప్రత్యేక పాత్ర చేసిన తర్వాత ఆయన దీర్ఘ విరామం తీసుకున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత ఆయన మళ్లీ తెరపై కనిపించబోతున్నారు. ఎవడే సుబ్రహ్మణ్యం నుంచే స్వప్న సినిమాస్ ఆయన్ను మళ్ళీ స్క్రీన్ పైకి చూపించడానికి ప్రయత్నించింది. ఇప్పుడు చాంపియన్ కథ, అందులోని ఆయన పాత్రకు ఉన్న డెప్త్ కల్యాణ్ చక్రవర్తిని ఇంప్రెస్ చేశాయి. కళ్యాణ్ చక్రవర్తి రియలిస్టిక్, కథకు కీలకమైన రాజి రెడ్డి పాత్రలో కనిపిస్తారు. అతని ప్రజెన్స్ ఈ సినిమా ఎమోషన్స్, డ్రామాకి మరింత డెప్త్‌ని తీసుకురానుంది. ఫస్ట్‌లుక్ పోస్టర్ లో గ్రే హెయిర్, స్టన్నింగ్ ఎక్స్ ప్రెషన్ తో, ఇంటెన్స్ అవతార్ లో కనిపించారు. బ్యాక్ డ్రాప్ లో ఉత్సాహభరితమైన వేడుక కథలోని కీలకమైన మూమెంట్ సూచిస్తోంది. మిక్కీ జె మేయర్ స్వరపరిచిన ఫస్ట్ సింగిల్ గిర గిర గింగాగిరే రిలీజ్ తో ఇటీవల సంగీత ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్ లో ప్రారంభమయ్యాయి. రామ్ మిరియాల పాడిన ఉత్సాహభరితమైన సాంగ్ శ్రోతలను ఆకట్టుకుంది. రోషన్, అనస్వర రాజన్ జోడి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. పాట, ముందుగా విడుదలైన గ్లింప్స్ రెండింటికీ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నెక్స్ట్ ఫేజ్ ప్రమోషన్స్ కోసం అంచనాలు పెరుగుతున్నాయి. తోట తరణి ప్రీఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతమైన డీటెయిల్స్‌తో రిక్రియేట్ చేశారు, ఆర్. మధీ కెమెరా వర్క్ ఆ ప్రపంచంలోకి మనల్ని లీనం చేస్తుంది. ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలను లెజెండరీ కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. ఛాంపియన్ ఈ క్రిస్మస్ డిసెంబర్ 25న గ్రాండ్ గా విడుదల కానుంది. తారాగణం: రోషన్, అనశ్వర రాజన్, నందమూరి కళ్యాణ్ చక్రవర్తి

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**